జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్గొండ

సూర్యపేట - యాదాద్రి భువనగిరి

గురువారం 08 అక్టోబర్ 2026 పేజీలు:12






## బీమా సేవల్లో గోవిందు కిరణ్ మరో ముందడుగు

- ప్రముఖుల సమక్షంలో అధికారిక వెబ్‌సైట్ ప్రారంభం

**గరిడేపల్లి,అక్టోబర్ 07(ప్రజా జ్యోతి):** బీమా రంగ నిపుణుడు గోవిందు కిరణ్ వృత్తిపరంగా మరో ముందడుగు వేశారు.కొంపల్లిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం లో ఆయన అధికారిక వెబ్‌సైట్ డబ్ల్యు డబ్ల్యుడబ్ల్యూ.గోవిందు కిరణ్.

వివరాలు 2లో

# రామన్నపేటలో అదనపు జిల్లా కోర్టు ఏర్పాటుకు చొరవ

- డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**హైదరాబాద్, అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి)**

రామన్నపేటలో జిల్లా అదనపు కోర్టులో సిబ్బంది మరియు కోర్టు పరిధి మంజూరు గురించి సీనియర్ న్యాయవాది జినుకుల ప్రభాకర్ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కు నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న జగన్మోహన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగల్ విండో చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు పూస బాలకిషన్, గుత్త నరసింహారెడ్డి, పిట్ట వెంకట్ రెడ్డి, రామిని రమేష్, శంబాల వెంకటేషం, ఇతర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

వివరాలు 2లో



## కాంగ్రెస్ బలోపేతానికి క్షేత్రస్థాయిలో

# కమిటీల ఏర్పాటు

- పార్టీకి కార్యకర్తలే వెన్నెముక దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**డిండి, అక్టోబర్,08, (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత పటిష్టం చేసేందుకు గ్రామస్థాయిలో పార్టీ కమిటీలను బలోపేతం చేస్తున్నామని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు, డిండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు ముత్యాల శశిధర్ రెడ్డి సూచనలతో, గ్రామ సర్పంచ్ చింతలపూడి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో డిండి మండలం శాంతిగూడెంలో

వివరాలు 2లో

# సూర్యాపేట పట్టణ అభివృద్ధికి పెద్దపీట

- 18వ వార్డులో రూ.5 లక్షలతో సీసీ డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన
- మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత
- మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది

02



# కాంగ్రెస్ బలోపేతానికి క్షేత్రస్థాయిలో కమిటీల ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి



కాంగ్రెస్ పార్టీ గ్రామ, యూత్ కాంగ్రెస్, బూత్ కమిటీల ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే బాలు నాయక్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి గ్రామస్థాయి కార్యకర్తలే వెన్నెముక అని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య కార్యకర్తలు వారధిగా పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తూ, ప్రతి బూత్‌లో సమన్వయంతో పనిచేసి పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలన్నారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గణితి వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొట్టే మణికంఠ ఎన్నికయ్యారు. బూత్ కమిటీ సభ్యులుగా కోలా పిచ్చయ్య, సిహెచ్. మల్లారెడ్డి, జె. శేఖర్ రెడ్డి, కొట్టె నాగేశ్వరరావు, కొవ్వూరి కొండల్ తదితరులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో డిండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు ముత్యాల శశిధర్ రెడ్డి, సర్పంచ్ చింతలపూడి భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సూర్యాపేట పట్టణ అభివృద్ధికి పెద్దపీట

మొదటిపేజీ తరువాయి **సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07(ప్రజా జ్యోతి):**



సూర్యాపేట పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది తెలిపారు. పట్టణంలోని 18వ వార్డులో రూ.5 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు బుధవారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. సీసీ డ్రైన్ నిర్మాణంతో వర్షాకాలంలో మురుగునీరు నిలిచిపోయే సమస్యకు పరిష్కారం లభించి ప్రజలకు ఇబ్బందులు తగ్గుతాయని తెలిపారు. పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ డాక్టర్ రామ్మూర్తి యాదవ్, వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కాంగ్రెస్ నాయకులు మాలోత్ చంద్రు నాయక్, నిమ్మల వెంకన్న, మున్సిపల్ డీఈ ప్రణయ్ రెడ్డి, ఏఈ తిరుమలయ్య, వార్డు అధికారి నాగార్జున, వార్డు ప్రజలు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యదా అంజయ్య మృతి బాధాకరం
## మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, అక్టోబర్ 08, (ప్రజా జ్యోతి) :**

నేరడుగొమ్ము మండలం పెద్దమునిగల్ గ్రామానికి చెందిన యదా అంజయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో అంజయ్య మృతదేహానికి నివాళులర్పించిన ఆయన, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంజయ్య మృతి కుటుంబ సభ్యులు, బంధువులకు తీరని లోటని పేర్కొన్న రవీంద్ర కుమార్, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కార్యదర్శి కేతావత్ రవీందర్, వడత్య బాలు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# పట్ట భద్రులు అందరూ ఓటు నమోదు చేసుకోవాలి

**నూతనకల్, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి):**

అర్హత గల పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి నరసయ్య కోరారు. బుధవారం మండల కేంద్రములో పట్టభద్రుల ఓటరూ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ.. నవంబర్ 2023 లోపు ఉత్తీర్ణులై డిగ్రీ, డిప్లొమా, గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ పట్టభద్రుల ఓటు హక్కు నమోదు చేసుకొని నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి మద్దతు తెలిపి, అఖండ మెజారిటీతో గెలిపించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ మండల పార్టీ అద్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అద్యక్షులు పసుల అశోక్ యాదవ్, గ్రామ శాఖ అద్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు నకిరకంటి వెంకన్న, జహంగీర్, సోషల్ మీడియా కోఆర్డీనేటర్ బొల్క సైదులు యాదవ్, మండల కాంగ్రెస్ నాయకులు ఏనుగుతుల సోమయ్య, కందుకూరి శ్రీకాంత్, మడ్డి లింగయ్య, బాణాల కిరణ్ రెడ్డి, సామ ఉపెందర్ రెడ్డి, లతీఫ్, బొల్లేద్దు నాగయ్య, దేవరకొండ సాయి, భాను, కారింగుల రవి తదితరులు పాల్గొన్నారు.



# రామన్నపేటలో అదనపు జిల్లా కోర్టు ఏర్పాటుకు చొరవ

మొదటిపేజీ తరువాయి

ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కోర్టుకు సంబంధించిన ఫైలును తక్షణమే పరిష్కరించాలని తన కార్యాలయ సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. నకిరేకల్ ఎమ్మెల్యే చొరవ తీసుకొని రామన్న పేటలో అదనపు జిల్లా కోర్టు ఏర్పాటులో తన వంతు కృషి చేస్తున్నందుకు స్థానిక న్యాయవాదులు మరియు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. రామన్నపేటలో అదనపు కోర్టు ఏర్పడే వరకు తన పూర్తి సహకారం అందిస్తానని ఈ సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలియజేశారు.





# బీమా సేవల్లో గోవిందు కిరణ్ మరో ముందడుగు

మొదటిపేజీ తరువాయి

కమ్ ను ప్రముఖుల సమక్షంలో ప్రారంభించారు. 'మిస్టర్ పాలసీ ప్లానర్' పేరుతో రూపొందించిన వెబ్‌సైట్ ద్వారా ఆరోగ్య, జీవిత, టర్మ్, ప్రయాణ, వాహన తదితర బీమా సేవలపై ప్రజలకు సులభమైన సమాచారం, పాలసీ ఎంపికలో మార్గదర్శకత్వం, క్లెయిమ్ సహాయం అందించనున్నట్లు తెలిపారు. ఆధునిక పరిజ్ఞానంపై ఆసక్తితో మైక్రో సాఫ్ట్ కోపైలట్ ఏజెంట్ అడ్మినిస్ట్రేషన్, మైక్రోసాఫ్ట్ అజూర్ ఏఐ ధ్రువప త్రాలను కూడా పూర్తి చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ గంపా నాగేశ్వరరావు, సూపర్ ఏఐ వ్యవస్థాప కుడు గుండా నిఖిల్, హ్యాండ్‌రైటింగ్ నిపుణుడు మల్లికార్జున్‌రావు తదితరు లు గోవిందు కిరణ్‌ను అభినందించారు. “బీమా అంటే కేవలం పాలసీ కొనుగోలు కాదు కుటుంబ భవిష్యత్తుకు రక్షణ ప్రణాళిక. సాంకేతిక పరిజ్ఞానంతో బీమా అవగాహనను ప్రజలకు మరింత చేరువ చేయడమే నా లక్ష్యం” అని గోవిందు కిరణ్ తెలిపారు.





# రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీల అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

## - డీసీసీ ప్రధాన కార్యదర్శి

**భువనగిరి,అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి)**

సర్ ఓట్ల చోరీ చేసి గద్దెనెక్కిన,మోడీ యోగి అమిత్ శా లు మరియు వారికి సహకరించిన సీ ఈ సి ఎన్నికల కమిషనర్ గ్యానేష్ కుమార్ రాజీనామా చేయాలని అదే విధంగా సర్ ప్రక్రియ ను పూర్తిగా రద్దు చేసి ఇదివరకే జరిగిన,అన్ని ఎన్నికలను తిరిగి నిర్వహించాలని శాంతియుతం గా ఇండియా కూటమితో కలిసి రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ ధర్నా నిర్వహిస్తుంటే పోలీసులు అడ్డుకొని,అక్రమ అరెస్ట్ చేయడం దారుణమని,యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండీ మజహర్ బీజేపీ ప్రభుత్వం పై మండి పడ్డారు.ఈ సందర్భంగా మీడియాతో వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు,ప్రతి ఒక్కరికి ఉంటుందని కానీ ఈరోజు ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించి,రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెబుతారని ఎన్నికల అధికారి జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు.బీజేపీ ఆర్ ఎస్ ఎస్ ఎన్నికల కమిషన్ ను కాపాడుతుందని,దేశ ప్రజాస్వా మ్యాన్ని కాపాడగలిగే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని బి ఆర్ ఎస్ బిజెపి పార్టీ రెండు ఒకటే అని బిజెపి తీసుకునే నిర్ణయాలను బి ఆర్ ఎస్ పార్టీ స్వాగతిస్తూ వస్తుందని ఈరోజు ఇంత పెద్ద ఎత్తున దేశంలో ఇండియా కూటమి ఉద్యమం చేపడుతుంటే కెసిఆర్ ఫామ్ హౌజ్ లో నిద్రపోతుందని రాబోయే రోజుల్లో జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయకపోతే పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందని బీజేపీ ఆర్ ఎస్ ఎస్ ను హెచ్చరించారు.

# 15 రోజుల్లో మున్సిపల్ బిల్డింగ్ పనులు ప్రారంభించాలి

## - బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్

**ఆలేరు అక్టోబర్ 7( ప్రజా జ్యోతి)**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్న ఆలేరు మున్సిపల్ బిల్లింగ్ పనులు మాత్రం ప్రారంభించలేదని ఇటీవల స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ పది రోజుల్లో పనులు ప్రారంభిస్తామని చెప్పిన ఇంతవరకు పనులు ప్రారంభించలేదని ఇప్పటికైనా 15 రోజుల్లో మున్సిపల్ బిల్డింగ్ పనులు ప్రారంభించకుంటే బిఆర్ఎస్ పార్టీ





ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపడతామని పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రం ముందు ప్రభుత్వం మంజూరు చేసిన నగర అభివృద్ధి నిధులు 15 కోట్లు ఎమ్మెల్యే మూడు సంవత్సరాలు అవుతున్న టెండర్లు ఖరారు చేయకుండా కాలయాపన చేస్తున్న క్రమంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో టి యు ఎఫ్ ఐడీసీ 15 కోట్లు గతంలో 20 కోట్లు పనులు జరగా మిగిలిన మూడు కోట్ల 90 లక్షల రేవంత్ రెడ్డి ప్రభుత్వం 15 కోట్లు నిధులు మంజూరు చేసినప్పటికీ అప్పటి వి ఇప్పటివి ఏవి కూడా పనులు జరగలేదన్నారు. 15 రోజుల్లో ప్రారంభించక పోతే గ్రామపంచాయతీ ప్లేస్లో పార్టీ ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పరమేశ్వర్ పార్టీ సెక్రెటరీ జనరల్ కుందే సంపత్, కౌన్సిలర్లు పాకాల మౌనిక హరీష్, కళ్యాణి మధు, శివ, మాజీ కౌన్సిలర్ రాములు శ్రీకాంత్ సీనియర్ నాయకులు నర్సింలు రవి రాజేష్ రామకృష్ణ ఉప్పలయ్య విజయలక్ష్మి వంశీ గోరెమియా మహేష్ హరికృష్ణ ఫయాజ్ వెంకటేష్ కృష్ణ శివ అరుణ సుజాత మల్లేష్ నర్సింగరావు గణేష్ గట్టు రాజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్, ప్రియాంక గాంధీ అరెస్టును తీవ్రంగా ఖండించిన దైద రవీందర్

**నల్లగొండ అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

నకిరేకల్:ఢిల్లీలో శాంతియుతంగా నిరసన చేపట్టిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ కార్యదర్శి ప్రియాంక గాంధీతో పాటు ఇండియా కూటమి ఎంపీలను అరెస్టు చేయడాన్ని తెలంగాణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విపక్షాల గొంతు నొక్కేందుకు నిరంకుశంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఓటర్ల జాబితాలో అవకతవకలు, ఈసీఐనెట్ సాఫ్ట్‌వేర్ అంశాలపై ప్రశ్నించేందుకు పార్లమెంట్ నుంచి ఎన్నికల కమిషన్ కార్యాలయం వైపు శాంతియుతంగా ర్యాలీగా వెళ్తున్న విపక్ష నేతలను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ నిష్పాక్షికంగా వ్యవహరించడంలో విఫలమయ్యారని దైద రవీందర్ ఆరోపించారు. విపక్షాలు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా అరెస్టులకు పాల్పడటం సరైన విధానం కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ని అణచివేత చర్యలకు పాల్పడినా కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య, రాజ్యాంగ పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ నాయకత్వంలో పోరాటాన్ని కొనసాగిస్తుందని దైద రవీందర్ స్పష్టం చేశారు.





# 8వ వార్డులో కరెంటు స్థంబాలు ఏర్పాటు చెయ్యాలి

## - కౌన్సిలర్ శేక్ తాహెరా బబ్లు

**భువనగిరి,అక్టోబర్ 7సామాజిక తెలంగాణ**

భువనగిరి పట్టణం లోని స్థానిక కరెంట్ ఆఫీస్ లో గ్రీవెన్స్ డే సందర్భంగా,8వ వార్డు,సీతానగర్ ఎల్.టి లైన్ బదిలీ చేసి,వార్డు లొ ఉన్న ఇతర విద్యుత్ సమస్యలను పరిష్కారం చేయాలని విద్యుత్ అధికారులకువినతి పత్రం అందజేసిన కౌన్సిలర్ శేక్ తాహేర బబ్లు అనంతరం వారు మాట్లాడుతు,సీతానగర్లో ఎలక్ట్రికల్ కండక్టర్ విత్ వైర్ (40 పోల్స్) కావల్సిఉందని అదేవిధంగా నీలగిరి టాకీస్ వద్ద లోవోల్టేజి సమస్య నిరవారణకు అదనంగా ఒక ట్రాన్స్ఫార్మర్ అవసరం ఉందని వార్డు లొ విద్యుత్ కోతల వల్ల ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని అధికారులకు వివరించారు.సానుకూలంగా స్పందించిన విద్యుత్ అధికారులు త్వరలో 8వ, వార్డు లొ విద్యుత్ సమస్యలను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమం కో ఆప్షన్ మెంబెర్ సుజాయత్ అలీ కౌసర్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి చంద్రబాబు అడుగుజాడల్లో నడుస్తున్నారు

**నల్లగొండ అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

కట్టంగూరు: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన గురువుగా భావించే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడుగుజాడల్లో నడుస్తున్నారని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆరోపించారు. బుధవారం నల్గొండ జిల్లా కట్టంగూరు మండల కేంద్రంలో ఓ ప్రైవేటు కార్యక్రమానికి హాజరైన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఆయన అనుచరులపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించిన లింగయ్య, అదే తరహా రాజకీయాలను తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రారంభించారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని ప్రశ్నించే బీఆర్ఎస్ నాయకులపై కేసులు నమోదు చేసి అణచివేయాలని చూస్తున్నారని అన్నారు.రేవంత్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి భూముల విషయంలో అక్రమాలకు పాల్పడుతున్నారని, డొల్ల కంపెనీల ద్వారా కోట్ల రూపాయలు కూడబెట్టుకుంటున్నారని లింగయ్య ఆరోపించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలకు తాము సమాధానం చెబుతున్నామని



పేర్కొన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగు, తాగునీరు అందించాలని రైతులు, బీఆర్ఎస్ నాయకులు కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. గోదావరి జలాలను కాళేశ్వరం ద్వారా తరలించి చెరువులు, కుంటలు నింపకపోవడంతో పంటలకు నీరందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వరి, పత్తి పంటలు ఎండిపోతున్నాయని, రైతులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కదానినీ పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ఇప్పుడు బీఆర్ఎస్‌పై ఎదురుదాడి చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం చెబుతున్న అభివృద్ధి, రైతుల పరిస్థితికి పొంతన లేదని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, సర్పంచ్‌లు గ్రామాల్లో పర్యటించి పంట పొలాలు, చెరువులు, కుంటలను పరిశీలించి రైతుల సమస్యలను తెలుసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించారు.రేవంత్ రెడ్డి కుటుంబంపై అక్రమ ఆస్తుల ఆరోపణలను ప్రజలకు వివరించే ప్రయత్నం చేసిన మన్నె కిశాంత్‌ను తలుపులు పగులగొట్టి అరెస్టు చేశారని లింగయ్య ఆరోపించారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్‌హౌస్ చుట్టూ ప్రభుత్వ భూముల వ్యవహారంలో కూడా ప్రభుత్వం ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో అక్కడి దళితులకు భూములు ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు సర్వేల పేరుతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక బాధ్యతల్లో ఉన్న మంత్రులు శ్రీధర్‌బాబు, భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు ప్రభుత్వం ఏ దిశగా వెళ్తుందో ఆలోచించి ముఖ్యమంత్రికి సూచనలు చేయాలని చిరుమర్తి లింగయ్య కోరారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం గుర్తించి పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజం

## చిన్నారులు,గర్భిణులు,బాలింతల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

## పోషకాహార లోపాన్ని సకాలంలో గుర్తించి చర్యలు తీసుకోవాలి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07(ప్రజా జ్యోతి):**





పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందిం చడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని స్టార్ బ్లాంకెట్ హాల్‌లో తొమ్మిదో పోషణ మాసం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజ రయ్యారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో పోషకాహార ప్రాధాన్యతపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. చిన్నారుల్లో పోష కాహార లోపాన్ని గుర్తించి, సకా లంలో అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదే శించారు.అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న పోషకాహార, ఆరోగ్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి, వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, సీడీపీఓ సుబ్బలక్ష్మి, కౌన్సిలర్లు జహీర్, తాహెర్, అంజలి, వీరమ్మ, నాగమ్మ, కళావతి, జ్యోతి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు శౌరి అనురాధకు నేతల నివాళులు

**నల్లగొండ అక్టోబర్ 7: (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు, అడ్వకేట్ శౌరి అనురాధ మృతి చెందడంతో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె భౌతికకాయానికి నివాళులర్పించి, అంత్యక్రియల్లో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర మాజీ శాసన మండలి చైర్మన్ నేతి విద్యాసాగర్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ శౌరి అనురాధ భౌతికకాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె మృతి పార్టీకి తీరని లోటని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మాజీ జెడ్పీటీసీ సుంకర బోయిన నరసింహ యాదవ్, కట్టంగూర్ సర్పంచ్ ముక్కాముల శ్యామలశేఖర్ యాదవ్, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి స్వామి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తండు అంజయ్య గౌడ్, మేడి ఈద్దయ్య, శంకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ కార్యదర్శి మాద లింగస్వామి, కట్టంగూర్ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు చెరుకు యాదగిరి, బొల్లెపల్లి సర్పంచ్ వల్లపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, , రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.వార్తను మరింత సంక్షిప్తం చేయండి స్త్రవి.



# ఉచిత కంటి పరీక్షలు అభినందనీయం

**మునగాల అక్టోబర్07 (ప్రజా జ్యోతి):**

మునగాల మండల పరిధిలోని నారాయణగూడెం గ్రామంలో అరుణ కంటి హాస్పిటల్ సూర్యాపేట వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు గ్రామపంచాయతీ లో ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ కార్య క్రమంలో భాగంగా కంటి పరీక్షలు నిర్వహించి అతి తక్కువ ధరకు కంటి అద్దాలను ఇవ్వడం జరిగింది కంటి ఆపరేషన్ అవసరం ఉన్నవారిని గుర్తించి ఆపరేషన్ చేయించుకోవాల్సిందిగా హాస్పిటల్ సిబ్బంది తెలియజేశారు. ఈ కార్యక్రమం సర్పంచ్ కాంపాటి వెంకటేశ్వర్లు పంచాయతీ సెక్రటరీ, అరుణ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రాహుల్, ప్రియాంక గాంధీ అరెస్టును ఖండించిన ఇందనూరి శ్రీను

**నల్లగొండ అక్టోబర్ 7 (ప్రజాశక్తి ప్రతినిధి)**

శాలిగౌరారం,: ఢిల్లీలో శాంతియుతంగా నిరసన చేపట్టిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ కార్యదర్శి ప్రియాంక గాంధీతో పాటు ఇండియా కూటమి ఎంపీలను అరెస్టు చేయడాన్ని శాలిగౌరారం మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇందనూరి శ్రీను తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విపక్షాల గొంతు నొక్కేందుకు నిరంకుశంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఓటర్ల జాబితాలో అవకతవకలు, ఈసీఐనెట్ సాఫ్ట్‌వేర్ అంశాలపై ప్రశ్నించేందుకు పార్లమెంట్ నుంచి ఎన్నికల కమిషన్ కార్యాలయం వైపు శాంతియుతంగా ర్యాలీగా వెళ్తున్న విపక్ష నేతలను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ నిష్పాక్షికంగా వ్యవహరించడంలో విఫలమయ్యారని, విపక్షాలు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే అరెస్టులకు పాల్పడ్డారని ఇందనూరి శ్రీను ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ని అణచివేత చర్యలకు పాల్పడినా కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య, రాజ్యాంగ పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ నాయకత్వంలో పోరాటాన్ని కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు.



# కరువు కోరల్లో చిక్కుకున్న రైతన్నలు

**ఆలేరు అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి)**

రుతుపవనాలు బలహీనపడటం వలన నీటి లభ్యత తగ్గడం వల్ల వరి, కూరగాయలు, పత్తి వంటి ప్రధాన పంటల సాగు గణనీయముగా తగ్గిపోయింది . ఇ ఖరీఫ్ సీజన్లలో వరి, పత్తి పంటల దిగుబడి గణనీయంగా తగ్గిపోపోయినావి.ప్రస్తుతం పత్తి పంట ఒక ఎకరానికి 2 కింటల్స్ కంటే ఎక్కువ దిగుబడి వచ్చే పరిస్థితి లేదు.దీనివల్ల రైతులకు భారీ ఆర్థిక నష్ట వాటిల్లింది. కావున ప్రభుత్వం వెంటనే ప్రతి గ్రామములో పంటల సర్వే చేసి కరువు నివారణ ప్రణాళికలు చేసి ప్రకృతి వైపరీత్యాల క్రింద ఆలేరు మండలము లోని పత్తి పండించే ప్రతి రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు వెంటనే అందించి ఆదు కోవాలని, ఎల్. నో వా వలన ఆలేరు ప్రాంతములో పశుగ్రాసము కొరత తీవ్రముగా ఉంది.కావున పాడి రైతులను ప్రభుత్వం ఆదు కోకపోతే పశువులు కాబేలాలకు వెళ్లే ప్రమాదము ఉంది. కావున ప్రతి పాడి గేదకు దాణా నెలకు ఒక కింటల్ చెప్పున అందించి ఆదు కోవాలని కుండే సంపత్ కుమార్ ప్రభుత్వం ను డిమాండ్ చేసినారు.



# కాటేపల్లి వద్ద కారు, బొలెరో ఢీ

**ఆలేరు అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి)**



యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని కాటేపల్లి వంతెన వద్ద బుధవారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం జరిగింది. కాటేపల్లి



నుంచి వస్తున్న కారు, ఆత్మకూరు వైపు నుంచి వస్తున్న బొలెరో వాహనం ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రెండు వాహనాలు ధ్వంసం కాగా, ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. కారును ఆత్మకూరుకు చెందిన మజ్జిగ నరేష్ నడుపుతుండగా, బొలెరోను సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం కృష్ణారెడ్డిపేటకు చెందిన ఎండీ సమద్ ఖురేషీ నడుపుతున్నట్లు గుర్తించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# చిర బోయిన మల్లేష్ యాదవ్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన చిన్ననాటి మిత్రులు

**ఆలేరు అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి)**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని తెలంగాణ ఉద్యమ నాయకుడు మాజీ సర్పంచ్ కీర్తిశేషులు చిరబోయిన మల్లేష్ యాదవ్ చిన్ననాటి మిత్రులు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ముందుగా కీర్తిశేషులు చిరబోయిన మల్లేష్ యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాయితీ జగదీశ్వర్ రెడ్డి, వగ్గు మురళీ కృష్ణ,మాట్లాడుతూ 1981- 82 బ్యాచ్ చిన్ననాటి నుంచి చదువుకొని మా మిత్రుడు పేద ప్రజల కోసం సర్పంచ్ గా ఎనలేని కృషి చేశారని వారు అన్నారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తాడని వారు పేర్కొన్నారు. ఈరోజు వారి కుటుంబానికి మాకు తోచినంత ఆర్థిక సాయం అందించామని ఇకముందు కూడా వారి కుటుంబాన్ని ఆర్థికంగా, సామాజికంగా, ఆదుకుంటామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వగ్గు మురళీకృష్ణ, కాయితీ జగదీశ్వర్ రెడ్డి, పగడాల రాజేశ్వరరావు, కల్లూరి ప్రభాకర్ రెడ్డి, ఆకుల వెంకటేశ్వరరావు, రమాదేవి, అన్నపూర్ణ, ఉషారాణి, కేతోజ్ నరేందర్ చారి, ఆకుల చంద్రశేఖర్, వగ్గు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు జూటు బ్యాగుల తయారీ శిక్షణ

**ఆలేరు అక్టోబర్ 7(ప్రజా జ్యోతి)**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో కెనరా బ్యాంకు యాదాద్రి భువనగిరి జిల్లా వారి ఆధ్వర్యంలో నడుస్తున్న గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా ఉచితంగా మహిళలకు జూటు బ్యాగుల తయారీ శిక్షణ కార్యక్రమం జిల్లా వెటర్నరీ అనిమల్ హస్బెండరీ ఆఫీసర్ రమేష్ హాజరై మహిళలకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వడ్ల శోభన్ బాబు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ముక్తాపూర్‌లో ఘనంగా పోషణ మాసం కార్యక్రమం

## చిన్నారుల ఆరోగ్యానికి పోషకాహారం ఎంతో కీలకం

### - కౌన్సిలర్లు మంజుల లింగస్వామి, కొండమడుగు ఎల్లసామి

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి):**

మున్సిపాలిటీలోని ముక్తాపూర్ గ్రామంలో పోషణ మాసం కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలను నిర్వహించి చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి 1వ వార్డు కౌన్సిలర్ శ్రీరామ్ మంజుల లింగస్వామి, 2వ వార్డు కౌన్సిలర్ కొండమడుగు ఎల్లస్వామి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుజాత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యానికి పోషకాహారం ఎంతో కీలకమని, ప్రతి కుటుంబం పోషకాహారంపై అవగాహన పెంచుకుని ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కళ్యాణిదేవి, హేమలత, హెడ్మాస్టర్ మధుబాబు, సువర్ణ, సునీత, సిస్టర్ స్టెల్లా, ఏఎన్ఎం రేణుక, ఆశా కార్యకర్తలు నాగమణి, మనోహర, సమభావన సంఘాల ఆర్పీలు చంద్రిక, సురేఖ, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండ

**ఆలేరు అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి)**

బాధిత కుటుంబాన్ని ఆదుకోవడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని గ్రామ సర్పంచ్ కంతి మధు అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం షారాజిపేట గ్రామంలో కొత్తూరు సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత పరామర్శించి 50 కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కిష్టయ్య, వార్డు సభ్యులు సంతోష్, బిక్షపతి ఆంజనేయులు మల్లయ్య స్వామి శ్రీశైలం దశరథ శ్రీను మధు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# పిఎసిఎస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి కి సన్మానం

**ఆలేరు అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ జనగాం ఉపేందర్ రెడ్డిని బుధవారం మోట కొండూరు మండలం చాకంపల్లి గ్రామ సర్పంచ్ వెలుపుల రజిత శ్రీరాములు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఈవో వెంకటరెడ్డి, వెంకటేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ వినియోగ దారులకు నిరంతరం అందుబా టులో గ్రీవెన్స్ రెడ్రెసల్ ఫోరం

## - కే.సాయిబాబా సీ జీ ఆర్ ఎఫ్ చైర్ పర్సన్

**భువనగిరి,అక్టోబర్ 7(ప్రజాజ్యోతి)**



విద్యుత్ వినియో గదారులకు ఎలక్ట్రిసిటీ కంజ్యూమర్ గ్రీవెన్సెస్,రెడ్రేసల్ ఫోరం నిరంతరం అందుబాటులో ఉంటుం దని,వ్రాత పూర్వకంగా,ఇన్ లైన్ ద్వారా ఫిర్యాదు చేసి వినియోగదారులు సమస్య లను పరిష్కారిం చుకో వాలని సీ జీ ఆర్ ఎఫ్ చైర్ పర్సన్ కే.సాయిబాబా కోరారు.బుధవారం జిల్లా కేంద్రం భువనగిరి లోని కిసాన్ నగర్ లో గల విద్యుత్ కార్యాలయంలో జరిగిన "విద్యుత్ వినియో గదారుల పరిష్కార వేదిక"లో ఆయన మాట్లాడారు.విద్యుత్ సరఫరాలో అంతరా యములు,హెచ్చు తగ్గులు విద్యుత్,మీటర్ల సమస్యలు,బిల్లుల సమస్యలు,కొత్త సర్వీసుల సమస్యలు మీటర్ల పేరు మార్పిడి క్యాటగిరి మార్పిడి ట్రాన్స్ఫార్మర్ లో మార్పిడి మొదలైన సమస్యలు ఫోరం లో ఫిర్యాదు చేసి పరిష్కారం చేసుకోవచ్చని ఆయన తెలిపారు.ఈ వినియోగ దారులసమస్యల పరిష్కార వేదిక లో ఎలక్ట్రిసిటీ కంజ్యూమర్ గ్రీవెన్సెస్ రెడ్రూషల్ ఫోరం మెంబర్ టెక్నికల్ వి.రమణ మూర్తి, మెంబర్ ఫైనాన్స్ కే.శోభారాణి,కంజ్యూమర్ ఎఫైర్స్ మెంబర్ టి.కోటేశ్వ రరావు భువనగిరి, రామన్న పేట బీబీనగర్ మోత్కూరు ఆలేరు మరియు చౌటుప్పల్ డివిజన్ ఇంజనీర్లు రవీందర్,వెంకటేశ్వర్లు సుధీర్ కుమార్,పద్మ శ్రీకాంత్, బాలూ నాయక్ ఫీర్యా,మోహన్,పట్టణ ఏఈ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# గర్భిణీలు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలి

## అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమణ

**డిండి, అక్టోబర్ 08, (ప్రజా జ్యోతి) :**

ఎర్రగుంటపల్లి గ్రామంలో గర్భిణీలు, బాలింతలు, పసిపిల్లలు మరియు కుటుంబ పెద్దలకు పోషకాహారంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక పోషకాహార సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమణ పోషకాల ప్రాధాన్యత గురించి వివరంగా వివరించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ రమణ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారుల సమన్వయంతో గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు పోషకాలు అందించేలా ఎంతో కృషి చేస్తోందని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. గర్భిణీలకు, బాలింతలకు మరియు చిన్నారులకు సరైన సమయంలో పోషక ఆహారం అందేలా చూడటంలో ఆయా ఇళ్లలోని కుటుంబ పెద్దలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంగా ఉంటారని, చిన్నారులు శారీరకంగా, మానసికంగా దృఢంగా పెరిగే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. పోషకాహారం పిల్లల్లో చురుకుదనాన్ని పెంచి, వారు ఆరోగ్యంగా ఎదగడానికి ఎంతో సహకరిస్తుందని వివరించారు. ఈ అవగాహన సదస్సులో అంగన్‌వాడీ టీచర్ మంగ, అంగన్‌వాడీ ఆయా, గ్రామానికి చెందిన గర్భిణీలు, తల్లులు మరియు గ్రామస్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి - సీఐ సతీష్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి):**

మండలంలోని దేశ్‌ముఖి గ్రామంలోని విజ్ఞాన్ కళాశాలలో పోచంపల్లి పోలీసులు విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఓటిపి, పిన్, సీవివి బ్యాంకు వివరాలు, పాస్‌వర్డ్‌లను ఇతరులకు వెల్లడించవద్దని సూచించారు. గుర్తుతెలియని లింకులు, ఫోన్ కాల్స్, మెసేజ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. సోషల్ మీడియాను సురక్షితంగా వినియోగించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఉమెన్ ఎస్ఐ లైలా, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, మురళీధర్ రెడ్డి, కానిస్టేబుళ్లు షరీఫ్, సాయి, సరస్వతి, విద్యార్థులు పాల్గొన్నారు.



# స్మార్ట్ రేషన్ కార్డులతో పేదలకు భరోసా

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి):**

మండలంలోని కనుముక్కుల, వంకమామిడి, ధర్మారెడ్డిపల్లి గ్రామాల్లో బుధవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన పీఏసీఎస్ చైర్మన్ పాక మల్లేష్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, సర్పంచులు మాట్లాడుతూ, అర్హులైన పేద కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు అందించడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత పారదర్శకంగా అందే అవకాశం ఉందన్నారు. అనంతరం గ్రామ సర్పంచులు చుక్క శోభా శంకర్, మచ్చ శ్రీనివాస్, సామ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ సుధాకర్ రావు, ఉపసర్పంచ్ పడమటి మహిపాల్ రెడ్డి, కొమురె కిరణ్, పీఏసీఎస్ డైరెక్టర్ చెక్క వెంకటేష్, మండల నాయకులు బద్దం రాజేశ్వర్, మాజీ సర్పంచ్ బోడిగే శంకరయ్య, నాయకులు జింక జంగయ్య, కాసుల బాలరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# జీవిత బీమా చెక్కు పంపిణీ

**ఆలేరు అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని షారాజిపేట గ్రామానికి చెందిన ఐల శ్రీను గొర్ల కాపరి అనారోగ్యంతో మరణించగా జీవిత బీమా సంస్థ భువనగిరి శాఖలో జీవన్ ఆనంద్ పాలసీ డిసెంబర్ 2019లో తీసుకున్నాడు. వరుసగా 60 సంవత్సరాలు ప్రీమియం చెల్లించాడు అందుకు జీవిత బీమా సంస్థ సహజంగా మరణించినందుకు రెండు లక్షల రూపాయలు బీమా పాలసీ బోనస్తో కలిపి 3 లక్షల 14,400 చెక్కును నామిని అయిన ఐలి లక్ష్మి కి జీవిత బీమా సంస్థ భువనగిరి శాఖ అడ్వైజర్ జోనల్ మేనేజర్ క్లబ్ మెంబర్ అయినా మొరిగాడి లక్ష్మయ్య వారి స్వగృహంకు వెళ్లి వారిని పరామర్శించి స్వయంగా అందించారు. ఈ కార్యక్రమంలో బండ పర్వతాలు, మహేందర్, కుడుమ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సోషల్ మీడియా పట్ల బాధ్యతగా ఉండాలి

## అవగాహన సదస్సులో ఎస్సై వెంకటేశ్వర్లు

**మిర్యాలగూడ, అక్టోబర్ 07,(ప్రజాజ్యోతి):**




తెలియని వ్యక్తుల నుంచి వచ్చేసందేశాలు, ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని, సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని మిర్యాలగూడ వన్ టౌన్ ఎస్ ఐ వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం పట్టణంలోని కె.ఎన్.ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ అధికారులు విద్యార్థులకు సైబర్ నేరాల స్వభావం, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ కాల్స్, ఫిషింగ్ లింకులు, ఓటీపీ మోసాలు, సోషల్ మీడియా ద్వారా జరిగే నేరాలు, బ్యాంకింగ్ మోసాల పట్ల విద్యార్థులుఅప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. ఓటీపీ , ఎటిఎం పిన్ , పాస్‌వర్డ్‌లు, బ్యాంకు ఖాతా వివరాలు అపరిచిత వ్యక్తులకు తెలియజేయకూడదని, అనుమానాస్పద లింకులను తెరువవద్దని తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే సంబంధిత అధికారులకు 1930 నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయడం ద్వారా నష్టాన్ని తగ్గించుకోవచ్చని వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మల్గిరెడ్డి భీమార్జున రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్నిసద్వినియోగం చేసుకోవడంతో పాటు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని అన్నారు. కార్యక్రమానంతరం సైబర్ నేరాల బారిన పడకుండా ఉంటామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు నాగరాజు, రవీందర్, లింగరాజు, పోలీస్ శాఖ అధికారులు శ్రీనివాస్, సైదులు, ప్రసాద్  విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# నారగూడెం ప్రాథమిక పాఠశాలకు మైక్ సెట్ అందజేత

**నల్లగొండ అక్టోబర్ 7:(ప్రజా జ్యోతి ప్రతినిధి)**

కట్టంగూర్ మండలం నారగూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు గ్రామ సర్పంచ్ కురిమిళ్ల మల్లేష్ మైక్ సెట్ (మౌత్ స్పీకర్)ను అందజేశారు. పాఠశాల అవసరాన్ని గుర్తించి మైక్ సెట్‌ను అందించడం పట్ల ఉపాధ్యాయులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, పాఠశాల ఉపాధ్యాయులు హమీద్, కృష్ణ, వెంకట్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఆకుల నరసింహ, ఎర్రమాద మాధవరెడ్డి, ఎర్రమాద శీనురెడ్డి, ఎన్ఎస్‌యూఐ మండల ప్రధాన కార్యదర్శి శిరీషాల వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# సోషల్ మీడియాలో మా ఊరి రోడ్డు





**నూతనకల్. అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి):**

సుమారు 22 ఏళ్లు ఈ రోడ్డు వేసి.. 2004లో అనుకుంటా.. అప్పుడు వేసిన రోడ్ ఇది.. అదే గుత్తా.. ఇంత వరకు మట్టిపోసిన దిక్కు లేదు.. మందలిచ్చే నాథుడు లేడు.. అవును.. మీరు చదివేది ముమ్మాటికీ వాస్తవమే.. నూతనకల్ నుంచి చిల్పకుంట్ల, వెంకేపల్లి, సంగెం గ్రామాల మీదుగా తుంగతుర్తికి నిత్యం వాహనాలు నడుస్తూనే ఉంటాయి.. కానీ రోడ్డు పరిస్థితి చూస్తే మాత్రం ఇదీ.. మండల కేంద్రం నుంచి చిల్పకుంట్లకు మూడు కిలోమీటర్ల దూరం.. మూడు వేల గుంటలు.. అడుగడుగనా మొకాళ్లలోతు గుంటలు.. అధికారులకు మొరపెట్టుకున్నా.. పాలకులకు చెప్పుకోని ప్రాదేయ పడినా పాయిదా లేకుండా పోయింది.. వర్షాకాలంలో రోడ్డు చెరువులో ఉందా..? చెరువు మధ్యలో రోడ్డు ఉన్నదా..? అనే డౌట్ రావచ్చు కొత్తగా ఈ రోడ్ పై ప్రయాణం చేసే వారికి.. ఇది చదువుతుంటే ఏదో కవిత్వం రాసినట్టుగా అనిపించవచ్చు కానీ.. నిత్యం ఆ రోడ్ లో ప్రయాణం చేసే వారిని మందలిస్తే తెలుస్తోంది వారు పడే ఇబ్బందులు ఏంది అనేది..

### సోషల్ మీడియాలో వైరల్...



హాయ్ అందరికి.. ఇది మా ఊరు చిల్పకుంట్ల రోడ్.. అడుగు అడుగునా గుంటలే.. మా చుట్టుపక్కల గ్రామాలు అన్నింటికి రోడ్ వేశారు.. కానీ మా గ్రామానికి మాత్రం రోడ్ వేయలేదు.. ఈ రోడ్ వళ్ల చాలా యాక్సిడెంట్స్ అవుతున్నాయి.. గతంలో కొంతమంది ప్రాణాలు కోల్పోయారు కూడా.. తొందరగా మా ఊరికి రోడ్ వేయాలని కోరుతున్నాం.. మా ఊరి నుంచి గత ఎన్నికలో స్థానికి ఎమ్మెల్యేకు 1500 ఓట్లు పడ్డాయి.. ఇది నేను రాసిన రాతలు కాదు, నా సొంతంగా రాసింది ఏం లేదు.. గ్రామానికి చెందిన ఓ యువకుడు సెల్ఫీ వీడియో తీసి సోషల్ మీడియాలో చేసిన పోస్ట్.. అవును చిల్పకుంట్ల రోడ్ పరిస్థితి సోషల్ మీడియాలో సైతం గిరకలు కొడుతోంది ఇప్పుడు.. పరిస్థితి అనడం కంటే దుస్థితి అంటే బాగుంటుందేమో..? నిత్యం రోడ్ పై ప్రయాణం చేసి చేసి.. రోడ్ ను చూసీ చూసీ.. ఈ యువకుడి మనుసు చలించింది.. మొరపెట్టుకుంటే కాదు.. చేతులెత్తి మొక్కితే రోడ్ రాదు అనున్నాడేమో...? సామాన్యుల అస్త్రం సోషల్ మీడియాను వాడాలనుకున్నాడు.. రోడ్డు పరిస్థితిని దుస్థితిని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు.. ఫేస్ బుక్ తెరిచినా.. ఇన్ స్టాగ్రాం ఓపెన్ చేసినా.. ఏ వాట్సప్ గ్రూప్ చూసినా..



గ్రామంలో ఎవ్వరి స్టేటస్ చూసినా.. ఇదే వీడియో.. ఇప్పుడు ఈ వీడియో చూసిన తర్వాత అయినా పాలకుల మనుసు కరుగుతుందో లేదో చూడాలి..!

### ప్రయాణం.. ప్రజలకు భారం..

వర్షాకాలం వస్తే ప్రయాణం భారం.. విద్యార్దులు స్కూల్ కు వెళ్లలేరు.. బడి బస్ లు రావు.. ఆటోలు తిరగవు.. నడుచుకుంటూ పోదామంటే బురదలో అవస్తలు పడాల్సిందే.. నాడ దొర్కింది కనీ కొడదానికి గోడ లేదు అన్నట్టు.. రోడ్డు వేయడానికి మేము సిద్దమే కానీ కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదన్నట్లు పాలక వర్గం బుకాయింపులు.. ఇగ రైతుల పరిస్థితి చెప్పితె చరిత్ర రాస్తే రామాయణం.. పండించిన పంటను మార్కెట్ కి తీసుకెళ్లాలంటే భయం.. పిండి బస్తాలు గ్రామానికి మోసుకు రావాలన్నా భయం ఏ గుంటలో ట్రాక్టర్ ఇరుపడుతుందో అని.. అంబులెన్స్ సైతం గ్రామంలో కూత పెట్టాలంటే గుబులు పడుతోంది.. గర్భిణీ స్త్రీలను, అనారోగ్యంతో ఉన్నవారిని ఆసుపత్రికి తీసుకెళ్లాలంటే అంబులెన్స్ కూడా రావడానికి భయపడుతుంది. ఎన్నోసార్లు దారిలోనే ప్రమాదాలు జరిగాయి కూడా.. మేమంతా సామాన్యులం సార్, జర మా గోడు ఆలకించి ఈ రోడ్ కు మరమ్మత్తులు చేసి ప్రమాదాల భారి నుండి మమ్మల్ని కాపాడుర్రి అని వేడుకుంటున్నారు జనం..

# పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలి

## - వ్యవసాయానికి రోజుకు 18గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలి

## -ఎండిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

## - తుమ్మల వీరారెడ్డి సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి

**నార్కట్ పల్లి, అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి)**

బుధవారం మండలంలోని ఏపీ లింగోటం గ్రామంలో రైతు సంఘం 36వ జాతీయ మహాసభ సందర్భంగా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తుమ్మల వీరారెడ్డి గారు హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో కరువు వచ్చి వర్షాలు కురవక పంటలు పండక ప్రజలు నాన్న ఇబ్బందులకు గురవుతుంటే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పరిస్థితులలో కరెంటు చార్జీలు పెంచడం చాలా విడ్డూరకరం. ఎండుతున్న పంటలను కాపాడేందుకు ప్రభుత్వం రోజుకు కనీసం 18 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఒకవైపు ఎల్‌నినో ప్రభావం, మరోవైపు విద్యుత్ కొరత రోజుకు ఎనిమిది గంటలు మాత్రమే కరెంటు ఇస్తున్న కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వం ముందుచూపుతో వ్యవహరించి నీటిని ఆదా చేసి చెరువులు, కుంటలు, రిజర్వాయర్లను నింపి ఉంటే ప్రస్తుతం రైతులకు ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితి వచ్చేది కాదన్నారు.వ్యవసాయానికి అవసరమైన మేరకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడటంతో రైతుల మోటర్లు కాలిపోతున్నాయని మరియు మోటార్లు పనిచేయక పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. ఉదయ సముద్రం ప్రాజెక్టు నింపి పిల్ల కాలువల ద్వారా వ్యవసాయానికి నీళ్లు విడుదల చేయాలని అన్నారు పంటల సాగుకు అవసరమైన నీరు, విద్యుత్ అందించి వ్యవసాయాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. కుటుంబం గడవడమే కష్టంగా ఉన్న ఈ పరిస్థితులలో కరెంటు చార్జీలు పెంచడం చాలా విడ్డూరకరమని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి రైతులని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న ఈ ప్రభుత్వాల మీద ఒత్తిడి తేవడానికి నవంబర్ 15న నుండి 18 వరకు నల్లగొండలో మొట్టమొదటిసారిగా రైతు సంఘం 36వ జాతీయ మహాసభలు నిర్వహిస్తున్నామని. నవంబర్ 15న ఎన్జీ కాలేజీలో లక్ష మంది



రైతులతో పెద్ద ఎత్తున బహిరంగ సభ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చింతపల్లి బయన్న,రైతు సంఘం నాయకులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, మాజీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, మండల కమిటీ సభ్యులు దండురవి, ఆమనగంటి ఐలయ్య, కప్పు శ్రవణ్,కట్ట రామచంద్రం, సోమనబోయిన సైదులు,నన్నే సాబ్ , శాఖ కార్యదర్శి సాతిర్ శంకర్, సత్తయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# హరియ నాయక్ కుటుంబానికి రమేష్ పరామర్శ.. ఆర్థిక సాయం

**దేవరకొండ, అక్టోబర్ 08, (ప్రజా జ్యోతి) :**

చందంపేట మండలంలోని కాట్రావత్ తండాకు చెందిన కాట్రావత్ హరియ నాయక్ పాముకాటుతో మృతి చెందడంతో బీఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకుడు వడ్త్య రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ ఖర్చుల నిమిత్తం రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తండా సర్పంచ్ కాట్రావత్ హరిలాల్, గోపయ్య నాయక్, జైపాల్, మూడవత్ హరిలాల్, శ్రీను, లక్కు తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్‌పై ఉక్కుపాదం

## - అక్రమ రవాణాకు చెక్ పెట్టాలి

## - యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచాలి

## - కలెక్టర్ అనురాగ్ జయంతి

**భువనగిరి, అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి):**



జిల్లాలో డ్రగ్స్ వినియోగం, అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. డ్రగ్స్ నియంత్రణలో భాగంగా అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. బుధవారం వీసీ హాలులో నిర్వహించిన యాంటీ నార్కోటిక్స్ బ్యూరో సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో కొత్తగా ఎన్ని డ్రగ్స్ కేసులు నమోదయ్యాయి, ఎంతమేర మత్తు పదార్థాలు పట్టుబడ్డాయి అనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.జిల్లాలోని ఫ్యాక్టరీలు, పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ఫ్యాక్టరీల్లో పనిచేసే కార్మికుల కదలికలపై నిఘా ఉంచడంతో పాటు డ్రగ్స్ అక్రమ రవాణాకు అవకాశం లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడైనా మత్తు పదార్థాల వినియోగం, సరఫరా జరుగుతున్నట్లు సమాచారం అందితే వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.యువత మాదకద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా కళాశాలలు, గ్రామాలు, పట్టణాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. డ్రగ్స్ వినియోగం వల్ల వ్యక్తుల జీవితాలు నాశనం కావడమే కాకుండా వారి కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచేందుకు నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు.ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ మాట్లాడుతూ ఫ్యాక్టరీల్లో పనిచేసే వారిపై నిఘా పెంచాలని, కళాశాలల్లో డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. డ్రగ్స్ నిర్మూలన కోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా ఎక్సైజ్ అధికారి తుక్యా నాయక్, జిల్లా సంక్షేమ అధికారి శ్రీనివాస్, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

## శేరిపల్లి, రత్యతండాలో మహిళా సమాఖ్య భవనాలు ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్





**దేవరకొండ, అక్టోబర్ 08, (ప్రజా జ్యోతి) :**

మహిళలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం దేవరకొండ మండలంలోని శేరిపల్లి, రత్యతండాల్లో మహిళా సమాఖ్య భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలకు భవనాలు ఉపయోగపడతాయన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేస్తోందని తెలిపారు. అనంతరం గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ తదితర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రత్యతండాలో ఆర్. శిరీషహన్మంత్ దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లతో పాటు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమాల్లో అధికారులు, కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం అందించాలి..



**నూతనకల్, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి):**

పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో 2026 పోషణ్ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ హాజరై మాట్లాడారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి పోషకాహారం ఎంతో కీలకమని అన్నారు.



చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అవసరమైన పోషకాహారం అందించడంలో కుటుంబ సభ్యులతో పాటు సమాజం కూడా బాధ్యత తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం, ఆరోగ్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్వాడీలో పోషణ్ మాసం ద్వారా పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రత, చిన్నారుల ఎదుగుదల, గర్భిణీలు, బాలింతల ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పోషకాహార లోపాన్ని నివారించేందుకు అంగన్‌వాడీ కేంద్రాల స్థాయిలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు చిరుధాన్యాలు, పప్పులు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తదితర పోషక విలువలు కలిగిన పదార్థాలతో తయారు చేసిన పౌష్టికాహార వంటకాలను ప్రదర్శించారు. స్థానికంగా సులభంగా లభించే ఆహార పదార్థాలతో ఆరోగ్యకరమైన వంటకాలను తయారు చేసుకునే విధానాలను వివరించారు. అదేవిధంగా తల్లులుపిల్లల పోషణ, గర్భిణీలు, బాలింతల ఆహారపు అలవాట్లు, పిల్లల శారీరకమానసిక అభివృద్ధి, వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం సామూహిక శ్రీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలను అతిథుల చేతుల మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శ్రీజ, ఎంపీడీవో సునీత, సూపర్వైజర్ పద్మ,నాగిత, సునీత,మహిళ సాధికారత కేంద్రం డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ చైతన్య, బ్లాక్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి,అంగన్‌వాడీ టీచర్లు,ఆయాలు,ఆశా కార్యకర్తలు,ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి ఎస్సీ కాలనీలో నూతన అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభం

**హాలియా, అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి):**

అనుముల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు. గార్లపాటి ప్రసన్న మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అలుగుల బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై,రిబ్బన్ కట్ చేసి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నపిల్లలకు పౌష్టికాహారం, ముందస్తు విద్యతో పాటు గర్భిణులు,బాలింతల ఆరోగ్య రక్షణకు అంగన్‌వాడీ కేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు .కాలనీవాసులు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వప్న, ఉప సర్పంచ్ గార్లపాటి గోవర్ధన్, అనుముల మండల వార్డు సభ్యుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పునూరి వసంతం, అంగన్‌వాడీ టీచర్ బూడిద గోవిందమ్మ,వార్డు సభ్యులు కనకరాజు దేవకరణ్,కొండల్, మేకల సతీష్,కనకరాజు నందు, బూడిద శేఖర్,బూడిద ఏసు, బూడిద క్రాంతి కుమార్,బూడిద శ్రీరాములు,ఊర సైదులు తదితరులు పాల్గొన్నారు.



# పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియలో జనసేన నాయకుల ప్రచారం

**దేవరకొండ, అక్టోబర్ 08, (ప్రజా జ్యోతి) :**

ఉమ్మడి నల్గొండఖమ్మంవరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితా నమోదు ప్రక్రియలో భాగంగా దేవరకొండ నియోజకవర్గంలో జనసేన నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మక్తల్, నారాయణపేట నియోజకవర్గాలకు చెందిన జనసేన నాయకుడు బాదేపల్లి నరేష్, గౌడ్ బలరాం ఆధ్వర్యంలో, దేవరకొండ నియోజకవర్గ కోఆర్డినేటర్లు చిరాగ్, ప్రజీత్ గౌడ్, డాక్టర్ మణికంఠ గౌడ్ ఆదేశాల మేరకు స్థానిక పీఓసీ చందు నాయక్ ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పట్టభద్రులైన ఉద్యోగులు, అవుట్‌సోర్సింగ్ సిబ్బందిని కలిసి ఓటరు నమోదు ప్రక్రియపై వివరించారు. పలువురితో నమోదు కూడా చేయించారు. ఈ సందర్భంగా జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థి గడల శ్రీనివాసరావు సేవా కార్యక్రమాలు, నిరుద్యోగుల కోసం నిర్వహించిన మెగా జాబ్‌మేళాలు, మెగా హెల్త్ క్యాంపుల గురించి వివరించారు. కార్యక్రమంలో వినోద్ నాయక్ (ఉస్మానియా యూనివర్సిటీ), మండల పీఓసీలు నల్లవెల్లి శ్రీనివాస్, బావండ్ల సాయికుమార్, కాటేపాక మహేష్, కాటేపాక నవీన్, పిట్ల సిద్ధు, సురేష్, సంపంగి నాగరాజు, ఒంటెద్దు మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల కష్టాలే ముఖ్యం... వేడుకలు కావు

## - జన్మదిన వేడుకలకు దూరంగా ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి



**హాలియా,అక్టోబర్7(ప్రజా జ్యోతి)**

ఎల్ నినో ప్రతికూల ప్రభావం వల్ల వర్షపాతం తగ్గి, నియోజకవర్గంలో తీవ్ర సాగునీటి ఎద్దడి ఏర్పడటంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో తన జన్మదిన వేడుకలకు దూరంగా ఉండాలని నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు.అక్టోబర్ 8న తన పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గంలోగానీ, రాష్ట్రవ్యాప్తంగాగానీ ఎలాంటి హంగులు,ఆర్భాటాలు చేయవద్దని ఆయన అభిమానులకు,కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు స్పష్టమైన విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా లభించే వర్షపాతం తగ్గడంతో పంటలు ఎండిపోయి,అన్నదాతలు తీవ్ర ఆర్థిక,మానసిక వేదన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కంటిముందు రైతన్నల కష్టాలు కనిపిస్తుంటే కేకులు కట్ చేయడం,భారీ ఫ్లెక్సీలు,హోర్డింగ్‌లు ఏర్పాటు చేయడం ఏమాత్రం సమంజసం కాదని స్పష్టం చేశారు. అభిమానులు,నాయకులు ఎవరూ పూలమాలలు ,కేకులతో తనను కలవడానికి రావద్దని, ప్రచార ఆడంబరాలకు స్వస్తి పలకాలని సూచించారు. ఆడంబరాల కోసం చేసే అనవసర వ్యయాన్ని తగ్గించి,ఆ మొత్తంతో కష్టాల్లో ఉన్న రైతు కుటుంబాలకు,పేదలకు సహాయం అందించడమే తనకు ఇచ్చే నిజమైన జన్మదిన శుభాకాంక్షలు అని జయవీర్ రెడ్డి పేర్కొన్నారు.పుట్టినరోజును వేడుకగా జరుపుకోవడం కంటే, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములవుతూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే తన మొదటి ప్రాధాన్యమని ఆయన పునరుద్ఘాటించారు.

---

**- నిరుద్యోగ సమస్యలపై నిర్భయంగా గళమెత్తాలి: ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

**- సమాజంలో మార్పు రావాలంటే యువత కలం పట్టాలి: ప్రొఫెసర్ కాశీం**

**- ఉత్సాహంగా తరలివచ్చిన జనసందోహం.. ఘనంగా పుస్తకావిష్కరణ**



# యువతను ఆలోచింపజేసే అద్భుత రచన 'కలం కవాతు'!

**చౌటుప్పల్, అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి)**

సమాజంలో జరుగుతున్న మార్పులను, ప్రజా సమస్యలను నిర్భయంగా అక్షరబద్ధం చేస్తూ యువతను చైతన్యపరిచే సాహిత్యం నేటి సమాజానికి ఎంతో అవసరమని ఎమ్మెల్సీ సత్యం అన్నారు.చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని బి.ఆర్.కె. కన్వెన్షన్ హాల్‌లో తెలంగాణ ఉద్యమకారుడు ఉప్పు కృష్ణ అధ్యక్షతన మాజీ విద్యార్థి నాయకుడు, అడ్వకేట్ కట్టెల లింగస్వామి రచించిన 'కలం కవాతు' పుస్తకావిష్కరణ సభ అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్, ప్రొఫెసర్ కాశీం , ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే. శ్రీనివాసులు విచ్చేసి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ.. స్థానికంగా నెలకొన్న నిరుద్యోగ సమస్య, కాలుష్య వ్యతిరేక పోరాటాలపై యువత, విద్యార్థులు మరింతగా స్పందించేలా ఇలాంటి చైతన్యవంతమైన రచనలు రావాలన్నారు. ఏఐఎస్ఎఫ్ నాయకునిగా ప్రజాక్షేత్రంలో తిరుగుతూ గ్రంథ రచన చేయడం కట్టెల లింగస్వామి అంకితభావానికి నిదర్శనమని ప్రశంసించారు.అనంతరం ప్రొఫెసర్ కాశీం మాట్లాడుతూ.. చౌటుప్పల్, నారాయణపురం ప్రాంతాలకు గొప్ప పోరాట నేపథ్యం ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఈ గడ్డ, నేడు సాహిత్య రంగంలోనూ తన ముద్ర వేయడం సంతోషకరమని పేర్కొన్నారు. రచయిత తన స్వంత బతుకు అనుభవాలతో పాటు, సామాన్యుల జీవన పోరాటాలను పుస్తకంలో అద్భుతంగా ఆవిష్కరించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థి లోకం, పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.



# సీఈసీ జ్ఞానేష్ కుమార్ తీరుకు నిరసన

## రామన్నపేటలో దిష్టిబొమ్మ దగ్ధం చేసిన యువజన కాంగ్రెస్



**రామన్నపేట, అక్టోబర్ 7**

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అవలంబిస్తున్న ధోరణిని నిరసిస్తూ రామన్నపేట మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రామన్నపేట మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్లో యువజన కాంగ్రెస్ శ్రేణులు భారీ నిరసన చేపట్టి జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రామన్నపేట యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టె సంతోష్ కుమార్ మాట్లాడుతూ తక్షణమే జ్ఞానేష్ కుమార్ ను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ బీజేపీ, ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో నడుస్తూ దేశంలో దాదాపు 14 కోట్ల ఓట్లను ఎలాంటి అభ్యంతరాలు లేకుండా తొలగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసీ అక్రమ తీరును నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహిస్తోందని అన్నారు. జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ ఆదేశాల మేరకు జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ రామన్నపేట యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను అరెస్ట్ చేయాలని, లేనిచో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పున్న అమరేందర్, మండల ఉపాధ్యక్షులు కేస సాయి, పట్టణ అధ్యక్షులు జవ్వాజి శ్రీకాంత్, కొమ్మాయిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు వీరమల్ల పరుశురాం, ఇస్కిల్లా గ్రామ శాఖ అధ్యక్షులు బందెల వినయ్, పట్టణ కార్యదర్శి కామిటికారి సాయి వెంకట్, సుర్వి మచ్చ గిరి, సుర్వి రాకేష్, పాషా, సింగరాయబోయిన అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు బైకులు ఢీ నలుగురికి గాయాలు

**ఆలేరు అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి)**

రెండు బైకులు ఢీకొని నలుగురికి గాయాలు అయిన సంఘటన ముత్తిరెడ్డిగూడెం లో జరిగింది. స్థానిక ఎస్సై కుమారస్వామి తెలిపిన వివరాలు ప్రకారం పల్సర్ 125 (టీజీ 08బి 7284) మెంబరు గల బండి , మర్రి మదు, అక్కనపల్లి గ్రామం నార్కట్పల్లి మండలం నల్గొండ జిల్లా కంబలపెల్లి సుజాత వేములకొండ గ్రామం వెంకటాపురం వలిగొండ మండలం యాదాద్రి భువనగిరి జిల్లా మోతుకూరు నుండి భువనగిరికి వెళ్తున్న క్రమంలో ముత్తిరెడ్డిగూడెం సమీపంలో ఎదురుగా వస్తున్న ఆర్ 15 (టిస్ 30జే 9184) గల బండి ఆరపర్తి ఉపేందర్ హౌసింగ్ బోర్డు భువనగిరికి చెందిన వారు, కట్ట ఉదయ్ కుమార్ తారక రామ్ నగర్ భువనగిరికి చెందినవారు భువనగిరి నుండి మోత్కూరుకు వెళ్తున్న క్రమంలో ఎదురెదురుగా బండ్లు ఢీకొట్టగా నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షేత్రగత్తలను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమన్నారు.









# జ్ఞానేష్ ఇక చాలు బ్రో రాజీనామా చెయ్- డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్..

- ఓటు దొంగతనం చేసి అధికారంలోకి వచ్చిన నకిలీ ప్రభుత్వం బిజెపి
- డివైఎఫ్ఐ నాయకులతో వాగ్వాదం చేస్తున్న పోలీస్.



**రామన్నపేట అక్టోబర్ 7(ప్రజా జ్యోతి)**

ఈరోజు డివైఎఫ్ఐ రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో సీఈసీ జ్ఞానేశ్వర్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ దేశంలోని సంచలనంగా మారిన ఓట్ చోరీ అనే అంశం మీద దేశమే అట్టడికి పోతున్న సందర్భంలో వివిధ రూపాలలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము ప్రధాన ఎన్నికల కమిషన్ సిఈసి జ్ఞానేష్ కుమార్ ఒంటెద్దు పోకడతోటి దేశంలోనే మూడున్నర కోట్ల ఓట్లను చోరీ చేసి ప్రజాస్వామ్యాన్ని అపహేళన చేసే విధంగా చేసిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది జ్ఞానేష్ కుమార్ మాత్రమే దేశంలో గాని రాష్ట్రంలో గాని పొట్ట తిప్పల కోసం చిన్న చిన్న దొంగతనాలు చేసినటువంటి సామాన్య ప్రజలను తీవ్ర స్థాయిలో ఇబ్బందుల గురి చేసి జైలులో నిర్బంధిస్తున్న తరుణంలో మరి జ్ఞానేశ్వర్ బయట ఎందుకు ఉండాలో కేంద్ర ప్రభుత్వం కూడా సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది అని అన్నారు ఓట్ చోరీ చేసి ప్రశాంతంగా రూములలో సేధా తీరుతున్న జ్ఞానేశ్ కుమార్ ను తక్షణమే బర్తరఫ్ చేసి జైల్లో పెట్టాలని డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాము ఇది కేవలం కేంద్ర ప్రభుత్వ యొక్క అండదండలతోటి ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు అదేవిధంగా బెంగాల్ రాష్ట్రంలో 90 లక్షల ఓట్లను తీసేసి నకిలి ప్రభుత్వం ఏర్పాటు అయింది అని కూడా అన్నారు నకిలి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అన్ని విధాలుగా సహకరించిన జ్ఞానేష్ కుమార్ ని తక్షణమే భర్తరఫ్ చేసే వరకు మా పోరాటాలు ఉధృతంగా ఉంటాయని కేంద్ర ప్రభుత్వాన్ని జ్ఞానేశ్ కుమార్ ను హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రామన్నపేట మండల అధ్యక్ష కార్యదర్శులు మెట్టు శ్రవణ్ కుమార్ శానకొండ రామచంద్రం మండల కమిటీ సభ్యులు మునికుంట్ల లెనిన్, నాగటి రవి, జేల్లాల మల్లేశం, ఆవనగంటి మహేష్, గట్టు మహేష్,మచ్చ నరేష్, తదితరులు ఈ కార్యక్రమం పాల్గొన్నారు.